క్లుప్తంగా

ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ



ర్యాలీ చేస్తున్న బీజేపీ నాయకులు, యువకులు

కొత్తవలస: కశ్మీర్‌లోని పహల్గాం సమీపంలో మంగళవారం జరిగిన ఉగ్రవాదుల దాడి ని ఖండిస్తూ మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యం లో యువత బుధవారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. దేశంలో అశాంతిని సృష్టించాలనే ఉగ్రమూకలను ఐక్యంగా ఎదుర్కొందామని నినాదాలు చేశారు.

అప్రమత్తంగా ఉండండి

బొండపల్లి: ఉష్ణోగ్రతలు పెరుగుతున్నందున వడగాల్పులు వీచే అవకాశం ఎక్కువగా ఉందని, ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ డోలా రాజేశ్వరరావు బుధవారం ఓ ప్రకటనలో సూచించారు. అత్యవసర పని ఉన్న వారు తప్ప మిగతా వారు ఉదయం 10 గంటలు దాటిన తర్వాత బయట తిరగవద్దని, సాయంత్రం 4 గంటల తర్వాతే బయటకు రావాలని పేర్కొన్నా రు. వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో ప్రజలు అంతా ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు.

పురిటిపెంటలో వైద్యశిబిరం

గజపతినగరం: మండలంలోని పురిటిపెంట గ్రామ సచివాలయం-2 పరిధిలో బుధవారం 104 వైద్యశిబిరం నిర్వహించారు. మరుపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి సాయికృష్ణారెడ్డి శిబిరంలో 59 మందికి వివిధ వైద్యపరీక్షలు చేసి, అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు.ఎండల తీవ్రంగా ఉన్నందున వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యాధికారి ప్రజలకు సూచించారు.

ఆటో డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సాయం



రమేష్ కుటుంబానికి నగదు అందజేస్తున్న ఆటో వర్కర్స్ సేవా సంఘం సభ్యులు

చీపురుపల్లిరూరల్(గరివిడి): గరివిడి పట్టణానికి చెందిన ఆటో డ్రైవర్ పువ్వల రమేష్ ఇటీవల గుండెపోటుతో మరణించారు.ఆయన కుటుంబానికి శ్రీ కనక మహాలక్ష్మి ఆటో వర్కర్స్ సేవా సంఘం రూ.12వేల ఆర్థిక సాయం చేసింది. సంఘ సభ్యులు మాడుగుల రమణ, కె.సన్యాసిరావు, వి.అప్పన్న, డి.రాజారావు, తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థుల ప్రతిభ

చీపురుపల్లిరూరల్(గరివిడి): పదో తరగతి పరీక్ష ఫలితాల్లో చీపురుపల్లి, గరివిడి విద్యార్థులు పలువురు ప్రతిభ చూపారు. చీపురుపల్లికి చెందిన అలజంగి నవ్యసాయి 593, కె.భువనాకృతి 592, కంద్యాన వైనవి 592, గరివిడి పట్టణానికి చెందిన పోరన హాసిని 592, చల్లా లాస్యశ్రీ 592, కె.షర్మిల తులసి 590, జమ్ము గ్రామానికి చెందిన చింతపల్లి లక్ష్మీప్రసన్న 591, తోంద్రంగి గ్రామానికి చెందిన పిల్ల హర్షవర్ధన్‌నాయుడు 590 మార్కులు సాధించారు. గ్రామస్తుల ప్రశంసలు అందుకున్నారు.

పుస్తక పఠనంతో విజ్ఞానం

చీపురుపల్లిరూరల్(గరివిడి): పుస్తక పఠనంతో విజ్ఞానం పెరుగుతుందని, జ్ఞాన సముపార్జనకు పుస్తకాలు ఎంతో దోహదప డతాయని గరివిడి శాఖా గ్రంథాలయం అధికారి ఎం.ఉషారాణి అన్నారు. ప్రపంచ పుస్తక దినోత్సవం సందర్భంగా కొండపాలెం హైస్కూల్‌లో విద్యార్థులకు పుస్తకపఠనంపై బుధవారం అవగాహన కల్పించారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచే పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని సూచించారు. పాఠ్య పుస్తకాలతో పాటు కథలు, ఇతిహాసాలు, సక్సెస్ స్టోరీలు చదవాలని చెప్పారు.

గుండెపోటుతో సర్పంచ్ మృతి



గొటివాడ దాసు(ఫైల్)

దత్తిరాజేరు: వైఎస్సార్‌సీపీ మద్దతుదారు,పెద మానాపురం గ్రామ సర్పంచ్ గొటివాడ దాసు (56) బుధవారం గుండెపోటుతో మృతి చెందారు. సర్పంచ్ కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు....సర్పంచ్ దాసు మధ్యాహ్నం భోజనం చేసిన అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడుతుండగా గుండెనొప్పి వచ్చింది. ఆయన్ని వెంటనే కుటుంబ సభ్యులు గజపతినగరం ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందారు. ఈయన గతంలో ఒకసారి సర్పంచ్ గా చేసి ప్రజలు మన్ననలు పొందడంతో రెండోసారి గ్రామస్తులు ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. సర్పంచ్ దాసు మరణంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతుడికి భార్య జయమ్మ, కుమారులు వినోద్, అనిల్, వివాహమైన కుమార్తె ఉన్నారు. సర్పంచ్ మృతిపై మండల వైఎస్సార్‌సీపీ నాయకులు సంతాపం తెలిపారు. గురువారం అంత్యక్రియలు నిర్వహిస్తామని కుటుంబ సభ్యులు చెప్పారు.

సత్తా చాటిన సర్కారు బడి విద్యార్థులు



టి.హర్షిణి (588)



ఎం.జయవర్ధన్ (588)



పి.శైలజ (581)



పి.సృజన (581)

మెరకముడిదాం: పదో తరగతి పరీక్షల ఫలితాల్లో మండలానికి చెందిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తాచాటారు. పదోతరగతి పరీక్షల ఫలితాలు బుధవారం వెలువడగా...గర్భాం ఉన్నత పాఠశాల విద్యార్థి సంగం రెడ్డి వివేక్ 593/600 మార్కులు సాధించి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల టాపర్‌గా నిలిచాడు. అలాగే భైరీపురంలోని బాదంపెంటయ్య ఉన్నత పాఠశాల విద్యార్థి తాడేల రేవంత్ 591 మార్కులతో మండలంలో రెండోస్థానంలో నిలిచాడు. ఇదే పాఠశాలకు చెందిన ఎం.జయవర్ధన్, టి.హర్షిణి 588 మార్కులు సాధించారు. గర్భాం మోడల్‌స్కూల్ విద్యార్థినులు పి.శైలజ, పి.సృజన 581, టి.యామిని 580 మార్కులు సాధించారు. అలాగే భైరీపురం హైస్కూల్ విద్యార్థిని ఏ.జాహ్నవి 580 మార్కులు సాధించింది. మండలంలోని ప్రభు త్వ పాఠశాలల నుంచి 570 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 465 మంది ఉత్తీర్ణులయ్యారు.

వేపాడ మండలంలో 85.83 శాతం ఉత్తీర్ణత



పి.ఎర్నమ్మ (579)



పి.దీపిక (577)



ఎస్.యామిని (568)

వేపాడ: పదోతరగతి ఫలితాల్లో మండల ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 85.83 శాతం ఉత్తీర్ణత సాధించారని ఎంఈఓ బాల భాస్కరరావు తెలిపారు. 360 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 309 మంది ఉత్తీర్ణులయ్యారు. బక్కునాయుడుపేట మోడల్ స్కూల్ విద్యార్థిని పి.ఎర్నమ్మ 579 మార్కులతో మండల టాపర్‌గా నిలవగా, అదే పాఠశాల విద్యార్థిని పి.దీపిక 577 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచింది. 568 మార్కులతో కేజీబీవీ విద్యార్థిని ఎస్.యామిని మూడోస్థానంలో నిలిచింది.

చీపురుపల్లి మండల టాపర్‌గా జోషిని



కె.జోషిని (588)



జి.పల్లవి (581)



ఎం.ప్రసన్న (578)

చీపురుపల్లి: పదో తరగతి ఫలితాల్లో మండలంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు చక్కని ప్రతిభ కనమరిచారు. పెదనడిపల్లి, పి.కె.పాలవలస, మెట్టపల్లి ఉన్నత పాఠశాలల విద్యార్థులు మండలానికి వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. పెదనడిపల్లి హైస్కూల్ విద్యార్థిని కె.జోషిని 588 మార్కులతో ప్రథమ స్థానంలోను, పి.కె.పాలవలస పాఠశాల విద్యార్థిని జి.పల్లవి 581 మార్కులతో ద్వితీయ స్థానంలో, మెట్టపల్లి పాఠశాల విద్యార్థి ఎం.ప్రసన్న 578 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు. చీపురుపల్లి బాలికోన్నత పాఠశాలలో 110 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవ్వగా 97 మంది ఉత్తీర్ణత సాధించారు. ఈ పాఠశాలలో రెడ్డి రూప 570 మార్కులు, టి.నాగదీపిక 563 మార్కులు, డి.సత్యవేణి 554 మార్కులు సాధించారు. చీపురుపల్లి బాలుర ఉన్నత పాఠశాలలో 192 మంది పరీక్షలకు హాజరవ్వగా 153 మంది ఉత్తీర్ణత సాధించారు. ఏ.సందీప్ 572 మార్కులతో పాఠశాల టాపర్‌గా నిలిచాడు. జె.శ్రీవిద్య 569 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచింది. మెట్టపల్లి ఉన్నత పాఠశాలలో 124 మంది పరీక్షలకు హాజరవ్వగా 117 మంది ఉత్తీర్ణత సాధించారు. మీసాల ప్రసన్న 578 మార్కులు, రెడ్డి అంకిత 564 మార్కులు, బోర నితిశరాణి 562 మార్కులు సాధించారు.

గుర్ల మండల టాపర్ యశ్వంత్



యడ్ల యశ్వంత్ (580)

గుర్ల: పదోతరగతి పరీక్షల ఫలితాల్లో 580 మార్కులతో మండల టాపర్‌గా కెల్ల హైస్కూల్ విద్యార్థి యడ్ల యశ్వంత్ నిలిచాడు. మండలంలోని 13 ఉన్నత పాఠశాలల నుంచి 634 మంది పరీక్షలకు హజరు కాగా 482 మంది ఉత్తీర్ణులయ్యారని ఎంఈఓ. ఎస్.భానుప్రకాష్ తెలిపారు. నడుపూరు హైస్కూల్ విద్యార్థి కె.ముకుంద (567), పెద్దబంటు పల్లి హైస్కూల్ విద్యార్థి కంకణాల మణికంఠ (562), గుర్ల హైస్కూల్ విద్యార్థిని జి. మానస (562), పాలవలస హైస్కూల్ విద్యార్థిని దవళ జ్యోత్స్న (553), కేజీబీవీ విద్యార్థిని జి.ప్రశాంతి(552) మార్కులు సాధించారు.

బాలికల హవా



కె.ప్రవల్లిక (586)



డి.సత్యతనూజ (585)



రెడ్డి అస్మిత (584)

గంట్యాడ: పదోతరగతి ఫలితాల్లో నరవ గ్రామంలోని జ్యోతీరావు పూలే బాలికల గురుకుల పాఠశాల విద్యార్థిని కె.ప్రవల్లిక 586 మార్కులతో మండల ప్రభుత్వ పాఠశాలల టాపర్‌గా నిలిచింది. అదే పాఠశాల విద్యార్థిని రెడ్డి అస్మిత 584 మార్కులతో తృతీయ స్థానం సాధించింది. మదనాపురం మోడల్ స్కూల్ విద్యార్థిని డి.సత్యతనూజ 585 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచింది.బుడతానపల్లి హైస్కూల్ విద్యార్థిని ఈ.దివ్యసారిక 582 మార్కులు, గంట్యాడ ఉన్నత పాఠశాల విద్యార్థిని సీహెచ్. జస్విత 581 మార్కులు , మదనాపురం మోడల్ స్కూల్ విద్యార్థిని ఎస్. అమృతలక్ష్మి 580 మార్కులు సాధించారు. వీరిని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయలు అభినందించారు.

83 శాతం..

బొండపల్లి: మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు పదో తరగతి పరీక్షల ఫలితాల్లో 83 శాతం ఉత్తీర్ణత సాధించాయని ఎంఈఓ శోభారాణి తెలిపారు. 8 ఉన్నత పాఠశాలలతో పాటు కేజీబీవీలో చదువుతున్న 402 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 344 మంది ఉత్తీర్ణులయ్యారు.నెలివాడ హైస్కూల్ విద్యార్థిని పాలూరి రేణుక శ్రీ 576 మార్కులు సాధించి మండల ప్రభుత్వ స్కూళ్ల టాఫర్‌గా నిలిచింది.

శతశాతం ఉత్తీర్ణత



వి.చరిష్మ (585)



రాపాక సుకన్య(578)



బి.ప్రత్యూష (576)

దత్తిరాజేరు: కె.కొత్తవలస వద్ద ఉన్న జ్యోతిబా పూలే బాలుర గురుకుల పాఠశాలలో పదోతరగతి విద్యార్థులు శత శాతం ఉత్తీర్ణత సాధించారు. 65 మంది పరీక్షలకు హాజరు కాగా అందరూ ఉత్తీర్ణులయ్యారని ప్రిన్సిపాల్ సీతారాం చెప్పారు. విద్యార్థి వర్రి వెంకటరావు 559 మార్కులతో పాఠశాల టాపర్‌గా నిలవగా, శీరపు భవాని 556 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచాడు. షికారుగంజి మోడల్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ పాఠశాల విద్యార్థిని వి.చరిష్మ 585, రాపాక సుకన్య 578, బి.పత్యూష 576 మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ ప్రసన్నలక్ష్మి తెలిపారు. దత్తిరాజేరు కేజీబీవీలో 39 మంది విద్యార్థినులు పరీక్షకు హాజరు కాగా 37 మంది ఉత్తీర్ణులయ్యారు. 530 మార్కులతో విద్యార్థిని ఝాన్సీ పాఠశాల టాపర్‌గా నిలవగా, 515 మార్కులతో సాహితీ ద్వితీయ స్థానంలో నిలిచింది.

కొట్టాంలో 91.66 శాతం..



అధిక మార్కులు సాధించిన కొట్టాం హైస్కూల్ విద్యార్థినులు రోషిణి, పల్లవి, మాధురి

శృంగవరపుకోట: కొట్టాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదోతరగతి ఫలితాల్లో 91.66 శాతం ఉత్తీర్ణత సాధించిందని హెచ్‌ఎం పి.విజయరామ్‌కుమార్ తెలిపారు. పాఠశాల నుంచి 24మంది వి ద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 22 మంది ఉత్తీర్ణులు అయ్యారు. వీరిలో టి.రోషిణి 588 మార్కులతో టాపర్‌గా నిలిచింది. ఎం.పల్లవి 574, యు.మాధురి 548 మార్కులు సాధించారు. పది మంది విద్యార్థులు 500 పైబడి మార్కులు సాధించారు.

ధర్మవరంలో...

ధర్మవరం ఉన్నత పాఠశాల పదోతరగతి విద్యార్థులు సత్తా చాటారు. ఆంగ్లమాధ్యమంలో చప్ప నవ్యశ్రీ, శెట్టి భానుప్రకాశ్ 540 చొప్పున, కొర్రాయి గోపీచంద్ 538 ,రంధి వరుణ్‌సందేశ్ 537 మార్కులు సాధించారు. తెలుగు మాధ్యమంలో వసుం సాయి 519, వసుం చరణ్ 499, గేదెల నాగేంద్రకుమార్ 467 మార్కులు సాధించారు. ఎనిమిది మంది విద్యార్థులు 500కి పైగా మార్కులు సాధించారని హెచ్‌ఎం బి.ఉమామహేశ్వరరావు తెలిపారు.

దేవాడ పాఠశాలలో శతశాతం ఉత్తీర్ణత



యజ్ఞపురపు జ్యోష్న(584)



మండల శ్యామల (582)

చీపురుపల్లిరూరల్(గరివిడి): పదో తరగతి పరీక్షల ఫలితాల్లో మండలంలోని దేవాడ ఉన్నత పాఠశాల విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత సాధించారు.గరివిడి మండలంలో 12 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు ఉండగా కోనూరు పాఠశాల విద్యార్థిని యజ్ఞపురపు జ్యోష్న 584 మార్కులతో మండల ప్రభుత్వ పాఠశాలల టాపర్‌గా నిలిచింది. తోంద్రంగి ఉన్నత పాఠశాల విద్యార్థిని మండల శ్యామల 582 మార్కులతో మండలానికి ద్వితీయ స్థానంలో, గరివిడి ఉన్నత పాఠశాల విద్యార్థిని పి.సుప్రియ 579 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచింది. కేజీబీవీ నుంచి 36 మంది విద్యార్థినులు పరీక్షలకు హాజరు కాగా 34 మంది ఉత్తీర్ణులయ్యారు. బొండపల్లి ఉన్నత పాఠశాలలో 18 మందికి 16 మంది, దేవాడ పాఠశాలలో 22 మందికి 22 మంది, కొండపాలెం పాఠశాలలో 44మందికి 38 మంది, తోంద్రంగి పాఠశాలలో 58 మందికి 56 మంది, కోనూరు పాఠశాలలో 71 మందికి 68 మంది, వెదుళ్లవలస పాఠశాలలో 37 మందికి 29 మంది, తాటిగూడ పాఠశాలలో 29 మందికి 25 మంది, శివరాం పాఠశాలలో 53 మందికి 49 మంది, గరివిడి పాఠశాలలో 92 మందికి 75 మంది, కొండలక్ష్మీపురం పాఠశాలలో 36 మందికి 28 మంది, కాపుశంభాం పాఠశాలలో 38 మందికి 28 మంది ఉత్తీర్ణులయ్యారు.

కొత్తవలస మండలంలో 82.45 శాతం..



జి.పూజిత (588)

కొత్తవలస: మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు పదోతరగతి పరీక్షల ఫలితాల్లో 82.45 శాతం ఉత్తీర్ణత సాధించాయని ఎంఈఓ జి.శ్రీదేవి తెలిపారు. ఎనిమిది ప్రభుత్వ పాఠశాలల నుంచి 553 మంది పరీక్షలకు హాజరు కాగా 456 మంది ఉత్తీర్ణులయ్యారు. మండల కేంద్రంలోని జ్యోతీరావుపూలే గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థిని జి.పూజిత 588 మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది.

ఎల్.కోట మండలంలో 89 శాతం..

లక్కవరపుకోట: మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు పదోతరగతి పరీక్షల ఫలితాల్లో 89 శాతం ఉత్తీర్ణత సాధించాయని ఎంఈఓ శ్రీనివాసరావు తెలిపారు. ఏడు ప్రభుత్వ పాఠశాలల నుంచి 470 మంది విద్యార్థు లు పరీక్షలకు హాజరు కాగా 420 మంది ఉత్తీర్ణులయ్యారు. కొట్యాడ ఉన్నత పాఠశాల విద్యార్థిని పి.భాగ్యశ్రీ 592 మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది.

కోమటిపల్లి విద్యార్థిని ప్రతిభ



విద్యార్థిని దివ్యశ్రీని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

దత్తిరాజేరు: కోమటిపల్లి గ్రామానికి చెందిన సుంకరి దివ్యశ్రీ బుధవారం ప్రకటించిన పదో తరగతి పరీక్షల ఫలితాల్లో 583 మార్కులతో సత్తా చాటింది. విద్యార్థిని గజపతినగరం ఆర్‌సీఎం ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో చదివింది. పాఠశాలలో ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థినిని ప్రిన్సిపాల్ శాంతి, ఉపాధ్యాయులతో పాటు, తల్లిదండ్రులు తిరుపతిరావు,జ్యోతి అభినందించారు.

కేజీబీవీలో శతశాతం..



500 మార్కులు దాటిన పురిటిపెంట బాలికోన్నత పాఠశాల విద్యార్థినులను అబినందిస్తున్న హెచ్‌ఎం రమేష్ కుమార్

గజపతినగరం/గజపతినగరం రూరల్: మండలంలోని మరుపల్లి గ్రామంలో ఉన్న కస్తుర్బా గాంధీ బాలికల విద్యాలయం(కేజీబీవీ) విద్యార్థినులు పదోతరగతి ఫలితాల్లో శతశాతం ఉత్తీర్ణత సాధించారని ఎంఈఓ విమలమ్మ తెలిపారు.మండలంలోని పురిటిపెంట బాలుర, పురిటిపెంట బాలికల ఉన్నత పాఠశాల, మరు పల్లి కేజీబీవీ, మోడల్ స్కూల్, జిన్నాం,లోగిశ, గంగచోళ్లపెంట ఉన్నత పాఠశాలల నుంచి 526మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 417మంది ఉత్తీర్ణుల య్యారు.జిన్నాం ఉన్నత పాఠశాల విద్యార్థిని పి.యశోద 591 మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది. పురిటిపెంట బాలికోన్నత పాఠశాలలో 26 మంది 500కు పైబడి మార్కులు సాధించారని హెచ్‌ఎం రమేష్ కుమార్ తెలిపారు. విద్యార్థినులు ఎస్.రేచల్, జి.నందిని 571 మార్కులు సాధించారు.

అంబేడ్కర్ జీవితం స్ఫూర్తిదాయకం..

- జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు



కొట్యాడలో సామాజిక భవనాన్ని ప్రారంభిస్తున్న జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు తదితరులు



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

లక్కవరపుకోట: భారత రాజ్యాంగ పితామహుడు భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జీవితం భావితరాలకు స్ఫూర్తిదాయకమని జిల్లా పరిషత్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని కొట్యాడ గ్రామంలో మండల పరిషత్ నిధులు రూ. 10 లక్షలతో నిర్మించిన సామాజిక భవనాన్ని మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజులతో కలిసి ఆయన బుధవారం ప్రారంభించారు. అలాగే ఇదే సామాజిక భవనాన్ని ఆనుకుని గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కొట్యాడ జగన్ కుటుంభ సభ్యుల సహకారంతో నిర్మించిన అంబేడ్కర్ విగ్రహాన్ని కూడా ఆవిష్కరించారు. అనంతరం సర్పంచ్ కొట్యాడ దేవీమహేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో శ్రీనివాసరావు మాట్లాడుతూ.. గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టడం అభినందనీయమన్నారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమన్నారు. రానున్న రోజుల్లో ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేసి వైఎస్సార్‌సీపీకి పూర్వ వైభవం తీసుకురావాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో మహనీయుల విగ్రహాలు అలంకారప్రాయం కాదని.. వాటిని చూసినప్పుడు వారు చేసిన సేవలు గుర్తుకు తెచ్చుకోవాలని సూచించారు. మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. బాబాసాహెబ్ అంబేడ్కర్ ఎంతో ముందు చూపుతో రాజ్యాంగాన్ని రచించారని.. ఆయన చలువ వల్లే నేడు బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలవారు రాజ్యాంగ పదవులు అనుభవిస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు గుమ్మడి సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ నాయకులు సంజీవి, కొట్యాడ మహేష్, కరెడ్ల దేముడు, తూర్పాటి శివాజీ, పినిశెట్టి కిష్టప్పదొర, జేడీకే అప్పలరాజు, కొట్యాడ జగన్, యర్ర శ్రీనివాసరావు, ఎంపీడీఓ ఎస్.అప్పారావు, పంచాయతీరాజ్ డీఈ స్వామినాయుడు, జేఈ వీరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

జనసేన నేత భూ ఆక్రమణలపై ఫిర్యాదు



ఆర్డీఓ సత్యవాణికి ఫిర్యాదు చేస్తున్న అగ్రహారం వాసులు

చీపురుపల్లి: జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి విజనగిరి శ్రీనివాసరావు పాల్పడిన భూ ఆక్రమణలపై సమగ్ర దర్యాప్తు నిర్వహించి, చర్యలు తీసుకోవాలని పట్టణానికి చెందిన మాజీ ఎంపీటీసీ, పౌరులు రెవెన్యూ డివిజనల్ అధికారి జి.వి.సత్యవాణి, తహసీల్దార్ ఎస్.రాజారావుకు ఫిర్యాదు చేశారు. జనసేన నేత పాల్పడిన భూఆక్రమణలపై సర్వే నంబర్లతో సహా లిఖిత పూర్వకంగా బుధవారం అధికారులకు ఫిర్యాదులు అందజేశారు. ఈ సందర్భం గా వారు ఆర్డీఓ వద్ద మాట్లాడుతూ పట్టణంలోని జీవీఆర్ ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాలను ఆనుకుని సర్వే నంబర్ 201-1, 2లో ఉన్న తవిటి చెరువు గెడ్డకు చెందిన దాదాపు 1.53 ఎకరాల భూమిని శ్రీనివాసరావు ఆక్రమించడంతో రైతుల పొలాలకు సాగునీరు అందడం లేదన్నారు. గెడ్డను మట్టితో కప్పించి వేరే సర్వే నంబర్ వేసి జిరాయితీ పొలంగా మార్చేసి, లక్షల రూపాయలకు విక్రయాలు జరిపినట్లు చెప్పారు. అదే ప్రాంతంలో సర్వే నంబర్ 209-6లో ఉన్న శ్రీ ఉమారామలింగేశ్వర దేవస్థానానికి చెందిన రెండెకరాల భూమిని ఆక్రమించి రియల్ ఎస్టేట్ ప్లాట్లుగా మార్చి విక్రయాలు జరిపినట్లు ఆరోపించారు. ఈ స్థలంలో పలువురు ఇళ్ల నిర్మాణాలు జరిపేందుకు ప్రయత్నించగా స్థానికులు ఫిర్యాదు మేరకు అప్పట్లో దేవదాయశాఖ అధికారులు అడ్డుకుని బోర్డులు పెట్టిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రస్తుతం ఆ బోర్డులు కూడా లేవని సర్వే జరిపించి దేవస్థానం భూములను పరిరక్షించి బోర్డులు ఏర్పాటు చేయాలని కోరారు. కొసిరెడ్డి రమణ, కోరుకొండ దాలయ్య, డి.ఆనంద్, జి.గణేశ్, ఆర్.చిన్ని, తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ సందర్శన

వేపాడ: మండలంలో వల్లంపూడి పోలీస్ స్టేషన్‌ను డీటీసీ డీఎస్పీ వీరాకుమార్ బుధవారం సందర్శించారు. స్టేషన్ పరిధిలో అట్రాసిటీ కేసులకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. అనంతరం గుడివాడ సచివాలయంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుకు సంబంధించి విచారణ నిర్వహించారు. ఆయన వెంట స్థానిక పోలీస్ సిబ్బంది ఉన్నారు.

సర్వేపల్లి విద్యానికేతన్ జయకేతనం



కేదారి లోకేష్ (595)



జి.జయవర్ధన్ (590)



పి.గ్రీష్మ (587)



పి.సాయిప్రణవి (579)



డి.రోహిత్ సాయి (578)

శృంగవరపుకోట: స్థానిక సర్వేపల్లి విద్యానికేతన్ విద్యార్థులు బుధవారం వెలువడిన పదో తరగతి ఫలితాల్లో జయకేతనం ఎగురవేశారు. మండలంలో అత్యధిక మార్కులు సాధించి తొలిస్థానంలో నిలిచారు. పాఠశాల నుంచి 68 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా శతశాతం ఫలితాలు సాధించామని పాఠశాల కరస్పాండెంట్ సీహెచ్.సన్యాసిరావు, ప్రిన్సిపాల్ పి.పైడిరాజు తెలిపారు. విద్యార్థి కేదారి లోకేష్ 595 మార్కులు, జి.జయవర్ధన్ 590, పి.గ్రీష్మ 587, పి.సాయిప్రణవి 579, డి.రోహిత్ సాయి 578 మార్కులతో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. 20 మంది విద్యార్థులకు 550 మార్కులు దాటగా, 500 మార్కులు దాటిన వారిలో 46 మంది ఉన్నారని చెప్పారు. విద్యార్థులకు కరస్పాండెంట్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పుష్పగుచ్ఛాలు ఇచ్చి అభినందించి, స్వీట్లు పంచిపెట్టారు.

టెన్త్ ఫలితాల్లో ఎస్‌జీవీ జోరు



కె.ఉమాశ్రీ (571)



కె.నిఖిల్‌సాయి (565)



పి.తేజస్విని (555)



కె.లాస్య(553)



ఎస్.రోహిత్(513)



ఎం.వరుణ్(500)

శృంగవరపుకోట: మండలంలోని భవానీనగర్‌లో ఉన్న శ్రీగౌరీ విద్యానికేతన్ స్కూల్ విద్యార్థులు బుధవారం వెలువడిన పదోతరగతి పరీక్షల ఫలితాల్లో ప్రతిభ కనబరిచారు. పాఠశాల విద్యార్థిని కె.ఉమాశ్రీ 571 మార్కులతో స్కూల్ టాపర్‌గా నిలిచింది. విద్యార్థి కె.నిఖిల్‌సాయి(565), పి.తేజస్విని(555), కె.లాస్య (553), ఎస్.రోహిత్(513), ఎం.వరుణ్ 500 మార్కులు సాధించారని, మిగిలిన విద్యార్థులంతా ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణులయ్యారని పాఠశాల కరస్పాండెంట్ కాంద్రేగుల సన్యాసినాయుడు, ప్రిన్సిపాల్ కాంద్రేగుల వెంకటరాములు తెలిపారు.

సిద్దార్థ పాఠశాల హవా

చీపురుపల్లి: పదో తరగతి ఫలితాల్లో పట్టణానికి చెందిన సిద్దార్థ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. 97 శాతం ఉత్తీర్ణత సాధించి మండల స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచారు. పాఠశాల విద్యార్థిని ఏ.వి.ఎస్.సాహితి 565 మార్కులు, జోల లిఖిత్ కార్తీక్ 558 మార్కులు, మీసాల యశ్వంత్‌సాయి 546 మార్కులు సాధించారు. విద్యార్థులను పాఠశాల కరెస్పాండెంట్ సువ్వాడ అప్పలనాయుడు అభినందించారు.